క్లుప్తంగా

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవం



పాన్‌గల్: మండలంలోని చింతకుంటలో శివాలయ పునర్నిర్మాణంలో భాగంగా ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న పూజ కార్యక్రమాలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజు సోమవారం ఆలయం ఆవరణలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దాతలు బాదగొని శారద, కుమార్‌గౌడ్, మానస, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి వితరణ



ఆత్మకూర్: క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాలకే పరిమితం కాకుండా జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి ఆత్మకూర్ సత్తా చాటాలని డీకే కృష్ణ జ్యువెల్లర్స్ అధినేత విశ్వప్రకాష్ అన్నారు. సోమవారం స్థానిక జాతర మైదానంలో వాలీబాల్ క్రీడాకారులకు రూ.25 వేలు విలువ చేసే క్రీడాసామగ్రిని అందజేశారు. కోచ్ ఖాదర్ ఆధ్వర్యంలో ఇక్కడ నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో శిక్షణ పొందిన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బాలు, తాండూర్ కిషోర్, దివాకర్, రియాజ్, అఫ్రోజ్, జిన్నారం శ్రీను, కోచ్ ఖాదర్, అఖిల్, గాండ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి



ఖిల్లాఘనపురం: కాంగ్రెస్ పార్టీ ఖిల్లాఘనపురం టౌన్ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన గాండ్ల నరేందర్‌ను ఎంపిక చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘం కల్యాణ మండపం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఎంపిక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతు పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన నరేందర్‌ను పట్టణ అధ్యక్షుడిగా ఎంపిక చేశామన్నారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ తన ఎంపికకు సహరించిన జిల్లా కమిటీ, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి, సాయిచరణ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్యామ రాజు, ఆగారం ప్రకాష్, నారాయణ, బాల్‌రాజు, శంకర్ ముదిరాజ్, ముజాయిద్, లింగస్వామి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీని ఆక్రమిస్తే కఠిన చర్యలు



అమరచింత: డ్రెయినేజీని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రవిబాబు అన్నారు. పట్టణంలోని రాంనగర్‌లో మున్సిపాలిటీ మురుగు కాల్వను ధ్వంసం చేసి మధ్యలో పిల్లర్లు వేసి ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నారనే సమాచారంతో సోమవారం సిబ్బందిని పంపి నిర్మాణ పనులు ఆపేయాలని ఇంటి యాజమానికి నోటీసులు అందజేశారు. నిబంధనలు అతిక్రమించి ఇంటి నిర్మాణ పనులు చేపడితే సదరు తాపీ మేస్త్రీపై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మున్సిపాలిటీకి సంబంధించిన మురుగుకాల్వలను ఇప్పటికే చాలా మంది అక్రమించుకున్నారని, వాటిపై నిర్మించిన కట్టడాలను తొలగించేందుకు తగు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

వైభవంగా పూజలు

ఆత్మకూర్: పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పోశమ్మ, కద్రెమ్మ, లింగమయ్య, కోటమైసమ్మ, కట్టమైసమ్మ, భూలక్ష్మమ్మ, బొడ్రాయి ఆలయాల నిర్మాణాలు పూర్తయ్యాయి. ప్రతిష్ఠాపనోత్సవంలో భాగంగా సోమవారం రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. జూన్ 3 నుంచి 5 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

గ్రామ దేవతల ఊరేగింపు

మంగళవారం ఉదయం గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఆచార్యదిరుత్విక్‌వరుణ, పంచగవ్యమేళన, ప్రాశన, ప్రోక్షనయాగశాల ప్రవేశం, ప్రధాన దేవత, నవగ్రహ వాస్తుభద్ర మండలదేవత ఆరాధన, మంత్రమూర్తి అభిషేకం, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ, మధ్యాహ్నం 3గంటలకు అయ్యప్ప ఆలయం నుంచి గ్రామదేవతల ఊరేగింపు, ప్రదోషపూజలు, మృత్సంగ్రహణం, అంకురార్పణ, అగ్నిప్రతిష్ఠ, దక్ష హోమం, శాంతి హోమం, ఆదివాసంగహోమములు, జలాధివాసం తదితర పూజ కార్యక్రమాలు మూడు రోజుల పాటు ఉంటాయన్నారు.



ఖిల్లాఘనపురం ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



మోజర్ల సమీపంలో గల కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాలలో..



వనపర్తి సీఐ కార్యాలయం..



కొత్తకోటలో ..



చిన్నంబావిలో..

కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం

సాక్షి, నెట్‌వర్క్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, కోర్టు ఆవరణలు, వివిధ రాజకీయ పార్టీల ప్రధాన కార్యాలయాల ఎదుట జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అధికారులు, వక్తలు మాట్లాడుతూ అనేక మంది ఆత్మబలిదానాలతో సాధించుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు.

☆ వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఉదయం 08:45 నిమిషాలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, వనపర్తి సీఐ కృష్ణయ్య, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, సీసీఎస్ సీఐ రవిపాల్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

☆ వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ రాజశేఖర్, డీఈ కార్యాలయంలో డీఈ శ్రీనివాసులు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో డీఈఈ యూనుస్, మేనేజర్ శంకరయ్య, మాజీ చైర్మన్లు పుట్టపాకల మహేష్, గట్టు యాదవ్, పలుస రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

☆ మదనాపురం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జేకే మోహన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రసన్నకుమారి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శేఖర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

☆ వీపనగండ్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వరలక్ష్మి, మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఎంపీడీఓ శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏఓ డాకేశ్వర్‌గౌడ్, ప్రభుత్వ ఆస్పత్రి వద్ద వైద్యాధికారి రాజశేఖర్, పశు ఆస్పత్రి వద్ద డా.గణేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు.

– గోపాల్‌పేట రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ పాండునాయక్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఏదుల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ మల్లికార్జున్, మండల పరిషత్ కార్యాలయం వద్ద రాములు, రేవల్లిలో తహసీల్దార్ లక్ష్మీదేవి జెండాలను ఆవిష్కరించారు.

☆ కొత్తకోట పట్టణ చౌరస్తాలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు జెండా ఆవిష్కరించారు.

☆ అమరచింత తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్‌యాదవ్, మున్సిపాలిటీ వద్ద కమిషనర్ రవిబాబు, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ చెన్నమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సురేష్ జెండా ఆవిష్కరించారు.

☆ ఆత్మకూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో న్యాయమూర్తి శ్రీలత, ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేకాధికారి ప్రవీణ్‌కుమార్, తహసీల్దార్ చాంద్ పాష, సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్, ఎంపీడీఓ శ్రీపాద్, కమిషనర్ శశధర్, ఏపీఓ వినయ్, ట్రాన్స్‌కో ఏఈ నర్సింహులు, విండో అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.

☆ పాన్‌గల్ మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీడీఓ గోవింద్‌రావు, విండో కార్యాలయంపై వైస్ చైర్మన్ కుర్వబాలయ్య, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఎమ్మార్సీ భవనంపై ఎంఈఓ శ్రీనివాసులు, పోలీస్‌స్టేషన్‌పై ఎస్ఐ శ్రీనివాసులు, ఐకేపీ కార్యాలయంపై ఏపీఎం వెంకటేష్, పీహెచ్‌సీ వద్ద డా.చంద్రశేఖర్, రైతువేదిక వద్ద ఏడీఏ చంద్రశేఖర్, గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

☆ చిన్నంబావి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రమణరావు, తహసీల్దార్ ఎండీ ఈక్బాల్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ జగన్మోహన్, సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్‌విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పీటీసీలు వెంకట్రమణమ్మ, కృష్ణప్రసాద్, నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, ఈదన్నయాదవ్, చిన్నారెడ్డి, రామచంద్రరెడ్డి, చిదంబర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

☆ కొత్తకోట మున్సిపల్ కార్యాలయంపై కమిషనర్ సైదయ్య, పోలీస్ సర్కిల్ కార్యాలయంపై సీఐ రాంబాబు, పోలీస్‌స్టేషన్‌పై ఎస్ఐ ఆనంద్, మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్యాలయంపై ఏఓ, రామకృష్ణాపురం సింగిల్‌విండో కార్యాలయాలపై సీఈవో రాఘవేందర్‌రెడ్డి, కొత్తకోట పీఏసీఎస్ కార్యాలయంపై సీఈవో బాలరాజు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, పి.విశ్వేశ్వర్, డాక్టర్ పీజే బాబు, కృష్ణారెడ్డి, బోయేజ్, మేస్త్రీ శ్రీనివాసులు, శ్రీనివాస్‌రెడ్డి, బీచుపల్లియాదవ్, భీమన్ననాయుడు తదితరులు పాల్గొన్నారు.

☆ పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ సరస్వతి, మండల పరిషత్ కార్యాలయంపై ఎంపీడీఓ సద్గుణ, పోలీస్‌స్టేషన్‌పై ఎస్ఐ శివకుమార్, సింగిల్‌విండో కార్యాలయంపై పీఏసీఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య జెండా ఎగురవేశారు.

☆ వనపర్తి, శ్రీరంగాపురం, పెబ్బేరులో తహసీల్దార్లు రమేష్‌రెడ్డి, రాజు, మురళీగౌడ్, ఎంపీడీఓ కార్యాలయాలపై ఎంపీడీఓలు రాఘవ, రవినారాయణ, రవీంద్ర, పోలీస్‌స్టేషన్ ఆవరణల్లో ఎస్ఐలు బాలయ్య, రామకృష్ణ, యుగేంధర్‌రెడ్డి, పీహెచ్‌సీలో డాక్టర్ రాముడు ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

☆ ఖిల్లాఘనపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుగుణ, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగల్‌విండో చైర్మన్ మురళీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ క్యామ రాజు, డైరెక్టర్లు సాయిచరణ్‌రెడ్డి, కృష్ణయ్యగౌడ్, ఆగారం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం వద్ద పోలీస్ అధికారులతో ఎస్పీ రావుల గిరిధర్



ఆత్మకూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు



అమరచింతలో..



కొత్తకోట చౌరస్తాలో..



వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో..



పెద్దమందడిలో..



పాన్‌గల్‌లో తహసీల్దార్ కార్యాలయంలో..



ఆత్మకూర్ కోర్టు ఆవరణలో..



వీపనగండ్ల తహసీల్దార్ కార్యాలయంలో..



గోపాల్‌పేటలో..



దుప్పల్లిలో..

త్రైత భగవద్గీత జ్ఞాన గ్రంథాల ప్రచారం

మదనాపురం: మండల కేంద్రంలో సోమవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తకోట, పెబ్బేరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానాన్ని తెలియజేస్తుందని తెలిపారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతమని, భగవద్గీతలో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుంచి బయట పడేసి మనిషికి ముక్తి లభిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పురుషోత్తం, మాసన్న, వేణుగోపాల్, బాలకృష్ణ, శివ, తిరుమలేశ్, భాస్కర్‌రెడ్డి, ముజాఫర్‌ఖాన్, జాంగీర్, అనిత, శాంత, శైలజ, జ్యోతి, శంకరమ్మ, ప్రమీల, మంజుల పాల్గొన్నారు.



జ్ఞాన గ్రంథాల ప్రచారం చేస్తున్న సభ్యులు

విరాళం అందజేత

కొత్తకోట: కొత్తకోట పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం నిర్మాణానికి పట్టణానికి చెందిన కీ.శే.పాగాకు శైలజమ్మ, భద్రప్ప జ్ఞాపకార్థం వారి మనువడు డాక్టర్ అభిషేక్ జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీ పరమేశ్వరి జ్యువెలర్స్ యజమాని పాగాకు శిరీష, రాఘవేంద్రప్రసాద్ దంపతులు రూ. 5,01,116 ల విరాళాన్ని అయ్యప్ప సేవాసమితి అధ్యక్షుడు ధూపం నాగరాజుకు అందజేశారు. కార్యక్రమంలో పాగాకు అనిల్‌కుమార్, విశ్వనాథం గంగాధర్, సత్యంసాగర్, వేముల సుధాకర్‌రెడ్డి, వారణాసి సతీష్ కుమార్, దివాకర్‌రావ్, బాలయ్యానాయుడు, భీమకిషోర్ పాల్గొన్నారు.

పోశమ్మ ఆలయాలకు ..

ఆత్మకూర్: పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పోశమ్మ, కద్రెమ్మ, లింగమయ్య, కోటమైసమ్మ, కట్టమైసమ్మ, భూలక్ష్మమ్మ, బొడ్రాళ్ల ఆలయాల నిర్మాణాలకు సోమవారం గ్రేటర్ హైదరాబాద్ కాంట్రాక్టర్ తంగేళ్ల శివకుమార్ రూ.2.50 లక్షలు విరాళం అందించారు. అలాగే బంగారు భాస్కర్, బంగారు ప్రకాష్, రవికుమార్ రూ.2.50 లక్షల నగదును నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ మొగిలి శ్రీధర్‌గౌడ్, నిర్వాహకులు అశ్విన్‌కుమార్, శివానంద్, ఎస్టీడీ శ్రీను, జిందె శ్రీను, ఆనంద్, కొండాపురం రాము, మణివర్ధన్ రెడ్డి, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోట అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన పాగాకు కుటుంబ సభ్యులు

'అమరుల త్యాగాలు విస్మరించిన చరిత్ర బీఆర్‌ఎస్‌ది'



ఉద్యమకారులను శాలువాలతో సత్కరించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి: అమరుల త్యాగాల పునాదులపై పార్టీని నిర్మించుకునే తొమ్మిదిన్నర ఏళ్ల అధికారం అనుభవించి బీఆర్‌ఎస్ నాయకులు వారి త్యాగాలను విస్మరించారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆరోపించారు. సోమవారం పట్టణంలోని వివేకానంద చౌరస్తా వద్ద అమరవీరుల స్థూపం నిర్మాణానికి ఉద్యమకారులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమం, పోలీసులు కేసులు, లాఠీ దెబ్బల బాధలను గుర్తు చేసుకున్నారు. ఎందరో ప్రాణాలు అర్పించి సాధించిన తెలంగాణలో బీఆర్‌ఎస్ నాయకులు భోగాలు అనుభవించారని మండిపడ్డారు. ఉత్తర తెలంగాణ కరీంనగర్ తర్వాత అంతస్థాయిలో ఉద్యమం చేసిన వనపర్తి గడ్డపై ఇప్పటి వరకు అమరవీరుల స్థూపం ఎందుకు నిర్మించలేదని ఆయన మాజీ మంత్రిని ప్రశ్నించారు.

ఐటీ టవర్‌కు ప్రొఫెసర్ జయశంకర్ పేరు

జిల్లా కేంద్రంలో నిర్మాణం చేస్తున్న ఐటీ టవర్‌కు ప్రొఫెసర్ జయశంకర్ పేరును ప్రతిపాదించి, ప్రభుత్వానికి సిఫారస్ చేస్తామన్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో రూ.3 కోట్ల ఆస్తులు చూపి రూ.10 కోట్లకు పరువు నష్టం దావా వేసిన వారికి రిటర్న్ కౌంటర్ ధీటుగా ఇస్తామన్నారు. తమ నాయకుడు చిన్నారెడ్డిపై నిరాధారంగా చేసిన ఆరోపణలపై పరువునష్టం దావా వేస్తామన్నారు. అనంతరం ఉద్యమకారులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, చీర్ల చందర్, లక్కాకుల సతీష్, పుట్టపాకల మహేష్, బి.కృష్ణ, పాకనాటి కృష్ణయ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతు నేస్తంలో పాల్గొనండి


వీపనగండ్ల: వానాకాలం పంటల సాగులో రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్ కోరారు. భూసారం పెంచేందుకు పొలాల్లో జీలుగ విత్తనాలు చల్లి, పూత దశలో భూమిలో కలియదున్నాలని సూచించారు. దీని ద్వారా భూమి సారవంతం అవుతుందన్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుందాం



అమరచింత: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు పట్టణ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని మున్సిపల్ కమిషనర్ రవిబాబు కోరారు. స్వచ్ఛతహీ కార్యక్రమంలో భాగంగా వంద రోజుల పాటు నిర్వహించే పారిశుద్ధ్య పనుల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు సోమవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి 'స్వచ్ఛత కోసం మేము సైతం' అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంట్లోని చెత్తను రోడ్లపై పారవేయకుండా.. మున్సిపాలిటీ ట్రాక్టర్ అందించాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో వర్షపు నీరు ఇంటి పరిసరాల్లో నిల్వకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. మురుగు కాల్వల్లో వ్యర్థాలు వేయడంతో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉందన్నారు. ఇంటిలో కూడా రెండు మూడు రోజులకు ఒకసారి కొత్త నీటి ని పట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఇసూఫ్ తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన అభినవ్



వనపర్తి విద్యావిభాగం: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో పట్టణ కేంద్రానికి చెందిన పి.వెంకటేష్, శైలజ దంపతుల కుమారుడు పి.అభినవ్‌యాదవ్‌లు సత్తా చాటాడు. ఓపెన్ కేటగిరిలో ఆల్‌ఇండియా 850ర్యాంక్, ఏబీసీలో 134ర్యాంక్ సాధించాడు.

రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి

సాక్షి, నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా మంగళవారం నుంచి ఈ నెల 12 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. భూ సమస్యలు ఉన్న రైతులు గ్రామాల్లో నిర్వహించే సదస్సుకు హాజరై దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు.

● అమరచింత మండలంలో మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రవికుమార్‌యాదవ్ తెలిపారు.

● రేవల్లి మండలంలో.. 3, 4 తేదీల్లో రేవల్లి మండలంలోని కేశంపేటలో, 5, 6, 9న రేవల్లి మండల కేంద్రంలో, 10, 11, 12న తల్పునూరు, 13న కొంకలపల్లి, 16, 17, 18న నాగపూర్, 19న శానాయిపల్లి, 20న బండరావిపాకుల సదస్సులు నిర్వహిస్తామని తహసీల్దార్ లక్ష్మీదేవి తెలిపారు.

● ఏదుల మండలంలో.. 3న చీర్కపల్లి, 4న మాచుపల్లి, 5న సింగాయిపల్లి, గుండెవాల్యతండా, 9న తుర్కదిన్నె, 10న ముత్తిరెడ్డిపల్లి, 11న రేకులపల్లి, 12న చెన్నారం, సోమవారం ఏదుల మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సు ఉంటుందని తహసీల్దార్ మల్లికార్జున్ తెలిపారు.

● వీపనగండ్ల మండలంలో.. 3న సంపత్‌రావుపల్లిలో, 4, 5 తేదీల్లో తూంకుంట, 6న సంగినేనిపల్లి, 9న బొల్లారం, 10న కొర్లకుంట, 11 వల్లభాపురం, 12 గోవర్ధనగిరి, 13న గోపల్‌దిన్నె, 16 పుల్గర్‌చర్ల, 17, 18 తేదీల్లో కల్వరాల, 19, 20 తేదీల్లో వీపనగండ్లలో ఉదయం 9 గం.ల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తహసీల్దార్ వరలక్ష్మి తెలిపారు.

● పాన్‌గల్ మండలంలో మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి సిబ్బందికి సూచించారు. సమావేశంలో డీటీ అశోక్, ఆర్‌ఐలు మహేష్, తిరుపతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

● ఖిల్లాఘనపురం మండలంలో.. 3న అల్లమాయపల్లి, తిర్మలాయపల్లి, 4న ఆగారం, వెంకటాంపల్లి, 5న సల్కెలాపురం, అంతాయపల్లి, 6న పర్వతాపురం, 06, 09న మామిడిమాడ, 09, 10న సోళీపురం, 10న మల్కాపూర్, 11న ఉప్పరిపల్లి, సూరాయపల్లి, 12న షాపురం, కమాలోద్దీన్‌పూర్, 13న అప్పారెడ్డిపల్లి, మల్కిమియాన్‌పల్లి, 16న హస్‌పాడ్, ఘర్కాస, 17, 18న ఖిల్లాఘనపురం, మానాజీపేట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సుగుణ తెలిపారు.

● ఆత్మకూర్ మండలంలోని గ్రామాల్లో మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ షేక్ చాంద్‌పాష అన్నారు.



పాన్‌గల్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి

భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాపనోత్సవాలు



బొడ్రాయికి పూజలు నిర్వహిస్తున్న ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, శివసేనారెడ్డి

వనపర్తి రూరల్: మండలంలోని పెద్దగూడెంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం, కడుకుంట్లలో పెద్దమ్మ తల్లి గ్రామ దేవతల ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఎంపీ డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కడుకుంట్లలో మహిళలు ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవికిరణ్, శారద, ధనలక్ష్మి, పగిడాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.